మనం

కృష్ణా-గుంటూరు

ఎన్టీఆర్, పల్నాడు, బాపట్ల

ఆదివారం - 1 - ఫిబ్రవరి - 2026 పేజీలు - 6


## అంబటి రాంబాబు వ్యాఖ్యలపై మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం



**మచిలీపట్నం జనవరి 31 (మనం న్యూస్ ) :** వైసీపీ నేతలు మదమెక్కి అడ్డగోలుగా మాట్లాడుతున్నారు.అంబటి లాంటి అంబోతులా వ్యాఖ్యలు విని సభ్య సమాజం సిగ్గు పడుతోందిని.వైసీపీ నేతలు బరితెగింపు వ్యాఖ్యల వెనుక జగన్ రెడ్డి కుట్ర ఉంది .జగన్ రెడ్డి ప్రోత్సాహంతోనే.. అంబటి సహా వైసీపీ నేతలు విర్రవీగుతున్నారు.సిగ్గు వదిలేసిన సన్నాసి అంబటి రాంబాబుకు సరైన గుణపాఠం చెప్తాం.చంద్రబాబు గురించి తప్పుడు వ్యాఖ్యలు చేసినందుకు అంబటి సహా వైసీపీ నేతలందరికీ బుద్ధి చెప్తాం .అంబటి రాంబా వ్యాఖ్యల వెనుక జగన్ రెడ్డి భారీ కుట్ర కనిపిస్తోంది.రాష్ట్రంలో అశాంతి రగిల్చేలా జగన్ రెడ్డి అంబటి లాంటి అంబోతులను రోడ్డుపైకి వదిలాడు భవిష్యత్తులో ఏ ఒక్కరూ ఇలాంటి అడ్డగోలు వ్యాఖ్యలు చేయకుండా బుద్ధి చెప్పి తీరుతామని మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు

## ఎన్టీఆర్ భరోసా

# పింఛన్లతో సామాజిక భద్రత

### జిల్లాలో 2,27,933 మంది లబ్ధిదారులకు రూ. 98.42 కోట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ సెంట్రల్ జనవరి 31 (మనం న్యూస్ )** ఫిబ్రవరి 1 ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేసిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ.ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం ద్వారా అర్హులైన వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు తదితరులకు రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రతను కల్పిస్తోందని, పథకాన్ని జిల్లాలో అత్యంత పారదర్శకంగా, జవాబుదారీత నంత అమలుచేస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.శనివారం 64వ డివిజన్ కండ్రికలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి పాల్గొన్నారు. పింఛనుదారులకు ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పింఛనుమొత్తాన్ని అందిస్తున్న తీరును పరిశీలించారు. లబ్ధిదారులైన వయోవృద్ధులను ఆత్మీయంగా పలకరించి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు వరమని. సమాజంలో గౌరవప్రదంగా జీవించేందుకు ఈ సహాయం ఎంతగానో తోడ్పడుతుందని పేర్కొన్నారు. జిల్లాలో 2,27,933 మంది లబ్ధిదారులకు దాదాపు



రూ. 98.42 కోట్ల మేర పంపిణీ చేయడం జరుగుతోందని.ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువచేసేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు నిరంతర పర్యవేక్షణ ఉంటోందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నరు కార్యక్రమంలో 64 డివిజన్ అధ్యక్షులు కే రవికుమార్ పాల్గొన్నారు

## మచిలీపట్నం రైల్వే ప్రయాణికుల సమస్యలు త్వరలో పరిష్కరిస్తాం......

### దక్షిణ మధ్య రైల్వే జీ.ఎం. సంజయ్ కుమార్ శ్రీవాత్సవ్.....

**మచిలీపట్నం, జనవరి 31 మనం న్యూస్ :** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాత్సవ్ శనివారం మచిలీపట్నం రైల్వే స్టేషన్ తనిఖీ నిమిత్తం మచిలీపట్నం విచ్చేశారు. ఈ సందర్భంగా మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మచిలీపట్నం ప్రయాణికుల పలు సమస్యలను వ్రాత పూర్వకంగా ఆయనకు తెలియపరిచారు. ముఖ్యంగా ఎంతో కాలంగా రద్దు అయిన మచిలీపట్నం నుండి తిరుపతి రైలును వెంటనే పునరుద్ధరించాలని బాలాజీ కోరారు. వారానికి ఒకరోజు ఉన్న షిరిడి రైలు వారానికి మూడు రోజులు ఏర్పాటు చేయాలని, ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న మచిలీపట్నం ముంబై రైలు కూడా ఏర్పాటు చేయాలని బాలాజీ కోరారు. ప్రతిరోజు విశాఖపట్నం నుండి వచ్చే రైలు గుడివాడలో గంటకు పైగా నిలిపివేసి ప్రయాణికులు ఇబ్బందులు కలగజేస్తున్నారని, మచిలీపట్నంలో లిఫ్ట్, ఎస్కలేటరు లేకపోవటం వలన లగేజ్ తో ఉన్న ప్రయాణికులు వృద్ధులు మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే లిఫ్టను ఏర్పాటు చేయాలని బాలాజీ కోరారు. మచిలీపట్నం నూతన రైల్వే స్టేషన్ లో రైల్వే పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి రాత్రి వేళల్లో మచిలీపట్నం వచ్చే రైలులో పోలీసు పర్యవేక్షణ ఉండాలని బాలాజీ కోరారు.

వివరాలు 3 లో..




## శ్రీ గోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో అన్నవితరణ

**గాంధీనగర్, జనవరి 31 మనం న్యూస్:** శ్రీ గోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీ బాబు ఆధ్వర్యంలో శనివారం కమిటీ సభ్యులు పుప్పాల అ-ప్పారావు చేతుల మీదుగా పూజ కార్యక్రమం అనంతరం పాత గవర్నమెంట్ హాస్పటల్ దగ్గర అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. గత ఐదు సంవత్సరాలుగా అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దాత వాకా అఖిల సహకారంతో అన్నవితరణ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏనుగుల వెంకట శ్రీనివాస్, గోపి చందన సురేష్, గద్దల ధనలక్ష్మి, దత్తి జ్యోతి, పబతి కృష్ణ, యర్రంశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## మాఘ పౌర్ణమకు మంగినపూడి బీచ్, హంసలదీవి వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు



### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం, జనవరి 31(మనం న్యూస్)** ఫిబ్రవరి 1వ తేదీ (ఆదివారం) మాఘ పౌర్ణిమ సందర్భంగా జిల్లాలోని మంగిన పూడి బీచ్, హంసలదీవి ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తుతో పాటు అన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీ డీకే బాలాజీ సంబంధిత అధికారులను ఆదేశించారు.

రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఈ మేరకు పలువురు అధికారులకు విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.మాఘ పౌర్ణిమ సందర్భంగా పుణ్యస్నానాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని, ఎవరూ ప్రమాదాలకు గురికాకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, సముద్ర భద్రత కోసం గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. సముద్ర తీరం వద్ద ఎలాంటి చెత్తాచె దారాలు లేకుండా నిరంతరం పారిశుధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్య ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ప్రాథమిక చికిత్స అందించాలని ఆదేశించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా తాగునీటి సౌకర్యం కల్పించాలని, మహిళల కోసం ప్రత్యేకంగా దుస్తులు మార్చుకునే తాత్కాలిక గదులను ఏర్పాటు చేయాలని తెలిపారు.

కంట్రోల్ రూములను 24 గంటలు పనిచేసే విధంగా ఏర్పాటు చేసి, మైక్ ద్వారా భక్తులు పాటించాల్సిన జాగ్రత్తలను ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు.

అలాగే అగ్నిమాపక యంత్రాలు, నిరంతర విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయడంతో పాటు ఆహార పదార్థాలు కలుషితం కాకుండా తరచుగా తనిఖీలు నిర్వహించాలని, భక్తుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా పార్కింగ్ సౌకర్యాలను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

# ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట జనవరి 31 మనం న్యూస్ :** జగ్గయ్యపేట మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన జనసేన నేత రాయపాటి బ్రహ్మయ్య ఇరుముడి కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శనివారం రాయపాటి బ్రహ్మయ్య గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారి ఇరుముడి కార్యక్రమం సందర్భంగా సా మినేని ఉదయభాను పాల్గొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**అన్నసంతర్పణ ప్రారంభించిన సామినేని :** నందిగామ నియోజకవర్గం అడవి రావులపాడు గ్రామానికి చెందిన సుర సత్యనారాయణ స్వామి గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారి మాల ధారణ ఇరుముడి కార్యక్రమం లో సామినేని ఉదయభాను పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమం లో సామినేని ఉదయభాను పాల్గొని అన్న ప్రసాదాలను స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ తదితర జనసేన నేతలు ప్రముఖులు పాల్గొన్నారు.



# విద్యార్థులకిది కీలక సమయం అలసత్వం వద్దు

## ధైర్యంగా పరీక్షలను ఎదుర్కొనేందుకు సన్నద్ధం కండి. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.



**విజయవాడ కలెక్టరేట్ జనవరి 31 (మనం న్యూస్)** పరీక్షలు సమీపిస్తున్న సమయంలో విద్యార్థులకు అత్యంత కీలకమైన సమయమని ధైర్యంగా పరీక్షలను ఎదురుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ విద్యార్థులకు సూచించారు. మార్చి 16వ తేదిన 10వ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో శనివారం జిల్లా. కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ను సందర్శించి విద్యార్థుల విద్యా భోదనను పరిశీలించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ముచ్చటిస్తూ విద్యార్థుల మేధా శక్తిని పరిశీలించారు. పాఠ్యాంశాలపై పలు ప్రశ్నలు వేసి విద్యార్థుల నుండి సమాధానాలను రాబట్టారు. గణితం, సైన్స్, సోషల్ స్టడీస్ కు సంబంధించి విద్యార్థులు ఇచ్చిన సమాదానాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు ఏ విషయాన్ని చదువుతున్నా 360 డిగ్రీ కోణంతో అధ్యయనం చేయాలని.. అప్పుడే నేర్చుకున్న విషయాలు పరీక్షలకే పరిమితం కాకుండా జీవితాంతం గుతుంటాయ న్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ఎందరో తమ మేధస్సుతో నిత్యం నేర్చు కోవాలనే తపనతో ప్రశ్నిస్తూ, నేర్చు కుంటూ ఉన్నత స్థానాలకు ఎదిగారని అటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని కష్టమైన, ఇష్టపడి చదువుకున్నప్పుడు మంచి ఫలితాలు సాధించగలుగుతార న్నారు. విద్యార్థులపై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని రెట్టింపు చేసేలా ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ విషయాన్ని గుర్తించి ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. సబ్జెక్టు ఉపాధ్యాయులు ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి అర్థమయ్యే రీతిలో బోధించి పరీక్షలను ఎదుర్కొనేందుకు సన్నద్ధం చేయాలన్నారు. ఉపాధ్యాయులు ఆత్మపరిశీలన, నిబద్ధతతో విద్యార్థులపై దృష్టిపెట్టి పరీక్ష లకు సన్నద్ధం చేస్తే నూరు శాతం ఫలితాలు వస్తాయ న్నారు. తద్వారా ఉత్తమ ఉపాధ్యా యులుగా విద్యార్థుల తల్లిదండ్రులలో గౌరవం పొంది పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిన వారవుతారన్నారు. 10వ తరగతి ఫలితాలలో జిల్లాను అగ్రగామిగ నిలిపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల సందర్శనలో జిల్లా కలెక్టర్ వెంట డిఇవో ఎల్. చంద్రకళ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సంధ్యారాణి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

# శ్రీ కనకదుర్గమ్మ ఆలయం ముంగిట కూచిపూడి నృత్య నీరాజనం

**విజయవాడ పశ్చిమ , జనవరి 31( మనం న్యూస్ )** సకల కళలకు మూలమై, వాగ్దేవిగా కొలువబడే ఆ శ్రీ కనకదుర్గమ్మ వారి ముంగిట శనివారం సాయంత్రం కూచిపూడి నృత్య వైభవం ఆవిష్కృతమైంది. ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలోని "ధర్మపథం" కళావేదికపై సాయంత్రం విజయవాడకు చెందిన ప్రముఖ నృత్య గురువు ఎం. అనూష నాయుడు ఆధ్వర్యంలో వారి శిష్యబృందం సంప్రదాయ కూచిపూడి నృత్యాన్ని అద్భుతంగా ప్రదర్శించారు. తెలుగు నేల గర్వించదగ్గ ప్రాచీన కళా సంప్రదాయం కూచిపూడి. కేవలం నృత్యమే కాక, నాట్య-నృత్త-నృత్యాల సమ్మేళనంగా, భక్తి భావాన్ని అభినయంతో రంగరించి ప్రదర్శించే అపురూప కళ ఇది. "భామా కలాపం" వంటి ఘట్టాలతో విశ్వవ్యాప్తమైన ఈ కళను, సకల కళలకు అధినేత్రి అయిన కనకదుర్గమ్మ సన్నిధిలో ప్రదర్శించడం విద్యార్థులకు లభించిన గొప్ప వరం. విద్యార్థులు తమ పాద విన్యాసాలతో, హావభావాలతో ప్రేక్షకులను ఆధ్యాత్మిక లోకంలోకి తీసుకెళ్లారు. గణపతి కౌత్వం: ఓంకార స్వరూపుడైన విఘ్నేశ్వరుని స్తుతిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**మండూక శబ్దం:** గజ-మండూక కథలోని రాజసం, భక్తిని కూచిపూడి శైలిలో విద్యార్థులు కళ్ళకు కట్టారు.

**తరంగం (కంచు పళ్లెం నృత్యం):** కూచిపూడికే ప్రత్యేకమైన కంచు పళ్లెం అంచుపై నిలబడి, తలపై కలశాన్ని ఉంచుకుని సమతుల్యతతో విద్యార్థులు చేసిన నృత్యం భక్తులను అబ్బురపరిచింది.

**అయిగిరి నందిని:** మహిషాసుర మర్దిని స్తోత్రానికి విద్యార్థులు ప్రదర్శించిన రౌద్ర, శాంత రసాల అభినయం అమ్మవారి సన్నిధిలో ఒక భక్తి పారవశ్యాన్ని కలిగించింది.

**తిల్లాన:** క్లిష్టమైన జతులతో, లయబద్ధమైన శారీరక కదలికలతో సాగిన తిల్లానతో ప్రదర్శన ముగిసింది. ఎం. అనూష నాయుడు పర్యవేక్షణలో విద్యార్థులు కనబరిచిన ప్రతిభను ఆలయ అధికారులు మరియు భక్తులు ముక్తకంఠంతో ప్రశంసించారు. కార్యక్రమం అనంతరం దేవస్థానం తరపున గురువును, కళాకారులను దుశ్శాలువాలతో సత్కరించి, అమ్మవారి శేషవస్త్రం మరియు ప్రసాదాలను అందజేశారు. ?అమ్మవారి దర్శనం అనంతరం ధర్మపథం వేదిక వద్ద జరిగిన ఈ సాంస్కృతిక వేడుకను భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తిలకించారు.




# సిబిఐ చార్జిషీట్ తో చంద్రబాబు అబద్ధపు కోటలు బద్దలు

## తిరుమలగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో పాదాల శుద్ధి కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు

**జగ్గయ్యపేట జనవరి 31 మనం న్యూస్ :** చంద్రబాబు అబద్ధాల తో కోటలు కట్టాలి అనుకున్న సిబిఐ నివేదికతో ఆ కోటలు బద్దలు అయ్యాయని హిందూ భక్తుల విశ్వాసాలతో కూటమి ప్రభుత్వం రాజకీయాలు చేస్తోందని ఆరోపిస్తూ జగ్గయ్యపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండలంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద స్వామి వారి పాదాలను శుద్ధి చేసే కార్యక్రమం నిర్వహించారు.

జగ్గయ్యపేట మండలం, తిరుమలగిరి స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామివారి సన్నిధి నందు రాష్ట్రలో కూటమి నాయకులు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి ప్రతిష్ఠను భంగపరిచేలా జరిగిన కుట్రలు




వీడి, భక్తుల మనోభావాలను దైవమే కాపాడారన్న భావనతో నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆలయంలో శ్రీవారి పాదాలను, ఆవు పాలు నీటితో శుద్ధి చేసి కొబ్బరికాయలు కొట్టి, పూజలనునియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలతో కలిసి నిర్వహించారు.

ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వామివారి లడ్డులో జంతు కొవ్వు లేదని సీబీఐ కోర్టు స్పష్టం చేసిందని అన్నారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదంలో జంతు కళేబరాలు, జంతు కొవ్వు కలిసిందని కావాలనే తప్పుడు ప్రచారం చేసిన కూటమి ప్రభుత్వానికి గట్టి ఎదురు దెబ్బ తగిలింది అన్నారు. ఈ ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేస్తూ, స్వామివారి లడ్డు ప్రసాదంలో ఎటువంటి జంతు కొవ్వు లేదా జంతు సంబంధిత పదార్థాలు లేవని సీబీఐ స్పష్టంగా తేల్చి చెప్పిందన్నారు. ఈ నేపథ్యంలో శనివారం తిరుమలగిరి వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం బయట కొబ్బరి కాయలు కొట్టారు. స్వామివారి ఆశీస్సులతో సత్యం గెలిచిందని, అసత్య ప్రచారాలు చేసిన వారికి ఇది తగిన గుణ పాఠమని తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. ఇప్పటికైనా కూటమి నేతలు హిందువులకి బహిరంగంగా క్షమాపణ చేసి, తప్పును ఒప్పుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ పై దండయాత్ర ఐదవ రోజ సైకిల్ యాత్ర ప్రారంభించిన తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు



**విజయవాడ క్రైమ్ జనవరి 31 (మనం న్యూస్ )** స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సైకిల్ యాత్రలో పాల్గొని స్వాగతం పలుకుతున్న విద్యా సంస్థలు, ప్రజలు సైకిల్ యాత్రకు రోజుకు పెరుగుతున్న ఆధారణ ఐదవ రోజు మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫిల్మ్ కాలనీ, లక్కీ అపార్ట్మెంట్ వద్ద నుండి 50 మంది పి. ఎస్. ఆర్. కే. స్కూల్ విద్యార్థులు మరియు అమరావతి రన్నర్స్ వారు "మత్తును ఆపి చూడు జీవి తాన్ని గెలిచి చూడు" అనే నినాదంతో మేము సైతం అంటూ సైకిల్స్ తొక్కుతూ ఘనంగా సైకిల్ ర్యాలిని ప్రారంభించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన రావు సైకిల్ తొక్కుతూ సైకిల్ యాత్రలో పాల్గొన్నారు. ఈ యాత్ర విజయనగర్ కాలని, మైత్రి కాలానియేలా మీదుగా గంగిరెద్దుల దిబ్బ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వద్దకు చేరుకున్నారు. అక్కడ ప్రజలకు మత్తుపధార్దాలను ఉపయోగిం చడం వలన కలిగే అనర్ధాల గురించి మరియు వాటిని విక్రయించడం వంటి నేరాలలో వేయు కఠిన మైన శిక్షల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన రావు ఏ. డి. సి. పి. మురళి కృష్ణ మాచవరం ఇన్స్పెక్టర్ డి. వి. రమణ టాస్క్ ఫోర్స్ టీమ్, ఈగల్ టీమ్, అమరావతి రన్నర్స్ టీమ్, 300 మంది విద్యార్థులు అధ్యపకులు పాల్గొన్నారు.

# పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయంలో ఎల్ఓసి పత్రాలు అంద అందజేసిన కూటమి నాయకులు

**విజయవాడ పశ్చిమ జనవరి 31 (మనం న్యూస్ )** పశ్చిమ నియోజకవర్గం 34 వ డివిజన్ కు చెందిన 56 సంవత్సరాల గట్టు పుల్లమ్మ కిడ్నీ కి సంబంధించిన వ్యాధితో బాధ పడుతోంది.. ఆమెకు సర్జరీ చేయాలని వైద్యులు సూచించారు. ఆర్థికంగా స్తోమత లేని వారు కావడంతో కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయాన్ని సంప్రదించారు.. వెంటనే ఎమ్మెల్యే సీఎం ఆర్ ఎఫ్ కు లేఖ రాసారు. పుల్లమ్మ కు వైద్య ఖర్చుల నిమిత్తం అవసరమయ్యే 9,80,000/బి రూపాయలు మంజూరు చేయాలని లేఖ రాసారు. దీనికి సంబంధించిన ఎల్వోసీ పత్రాలను సుజనా చౌదరి కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అంద చేశారు.. కార్యక్రమంలో జనసేన నాయకురాలు మల్లేపు విజయలక్ష్మి , కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, కూటమి నాయకులు, సుజనా మిత్రలు పాల్గొన్నారు.. కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సుజనా చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు..



# ఆకాంక్షిత బ్లాకు ఆదర్శ బ్లాక్ స్థాయికి ఎదగాలి. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

**ఇబ్రహీంపట్నం జనవరి 31 (మనం న్యూస్ ):** 40 సూచికల్లోనూ 100 శాతం ప్రగతికి సమష్టి కృషి మరో ఆరు సూచికల్లో శత శాతం లక్ష్యంగా సంపూర్ణతా అభియాన్ 2.0 తొలి దశ విజయం స్ఫూర్తితో మలిదశకు కార్యాచరణ.ఆకాంక్షిత బ్లాకు ఆదర్శ బ్లాకు స్థాయికి ఎదగాలి.ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కేంద్ర ప్రభుత్వ ఆకాంక్షిత బ్లాకు అయిన ఇబ్రహీంపట్నంలో సంపూర్ణతా అభియాన్ తొలిదశ కార్యక్రమం విజయవంతం కావడంతో ఈ స్ఫూర్తితో సంపూర్ణతా అభియాన్ 2.0ను ప్రారంభించినట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఇబ్రహీంపట్నం మండల ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జరిగిన సంపూర్ణతా అభియాన్ 2.0 ప్రారంభోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ. మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆకాంక్షిత బ్లాకులు అయిన ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలులో సంపూర్ణతా అభియాన్ తొలిదశ కార్యక్రమంలో భాగంగా ఆరు ముఖ్య సూచికల్లో 100 శాతం ప్రగతి సాధించాయని.. ఇప్పుడు మరో ఆరు కీలక సూచికల్లో 100 శాతం లక్ష్యాల సాధనకు సంపూర్ణతా అభియాన్ రెండోదశ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం ఫిబ్రవరి మొదలు ఏప్రిల్ వరకు కొనసాగుతుందన్నారు. పోషణ విభాగంలో పిల్లలకు పోషకాహారం అందించడం, పిల్లల ఎదుగుదల, అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సదుపాయం ఈ నాలుగు సూచికల్లో 100 శాతం లక్ష్యాలను చేరుకోవాల్సి ఉందన్నారు. ఇదేవిధంగా విద్యాశాఖకు సంబంధించి అన్ని పాఠశాలల్లో బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్లు సౌకర్యం కల్పించడం, పశుసంవర్ధక శాఖకు సంబంధించి అన్ని పశువులకు నోటిపూత వ్యాధి నివారణ టీకాలు వేయించడంలో శత శాతం ప్రగతి సాధించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఆరు సూచికల్లో ఇప్పటికే మెరుగైన ప్రగతి ఉందని.. అయితే శతశాతం అనేది కార్యక్రమం లక్ష్యమన్నారు. లక్ష్యాల సాధనకు అవసరమైన సహాయసహకారాలు అందించడం జరుగుతుందని వెల్లడించారు.

ఆరోగ్యం – పోషణ, విద్య, వ్యవసాయం – అనుబంధ రంగాలు, ప్రాథమిక మౌలిక వసతులు, సామాజిక అభివృద్ధిలోని 40 సూచికల్లోనూ పూర్తి ఫలితాలు సాధించేవరకు ప్రగతిని నిరంతరం పర్యవేక్షించడం జరుగుతోందన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు ఈ సూచికల్లో పురోగతి ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఆకాంక్షిత బ్లాకులను ఆదర్శ బ్లాకులుగా తీర్చిదిద్దేందుకు వివిధ శాఖలు, ఫ్రంట్ లైన్ వర్కర్లు, ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ముందుకెళ్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

దేశాన్ని అత్యున్నతంగా నిలబెట్టాలి: ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్

మన దేశాన్ని ప్రపంచంలో అత్యున్నత స్థానంలో నిలబెట్టేందుకు ప్రధానమంత్రి కృషిచేస్తున్నారని.. అదేవిధంగా ముఖ్యమంత్రి విజన్ ఏ 2047ను ఆవిష్కరించారని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. అభివృద్ధికి సంబంధించి ఎక్కడ లోపం ఉందో గుర్తించి.. అక్కడ ప్రత్యేకంగా దృష్టిపెట్టి శతశాతం అభివృద్ధిని సాధించడమే ఆకాంక్షిత బ్లాకు కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికీ చేర్చాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. బడుగుబలహీన వర్గాల ప్రజలు ఎక్కువగా ఉన్న ఇబ్రహీంపట్నం మండలంలో విద్య, వైద్యం, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు తెలిపారు. ఆరోగ్య ఆంధ్ర సాకారానికి ప్రతిఒక్కరూ కృషిచేయాల్సిన అవసరముందన్నారు. అమృత్ 2.0 ద్వారా త్వరలో తాగునీటి సమస్య తీరనుందన్నారు.


కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమం, విద్యాశాఖ, పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో మొత్తం ఆరు స్టాళ్లు ఏర్పాటు చేశారు. వీటిద్వారా స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఇగ్నైట్ సెల్‌ను ఏర్పాటు చేశారు. వీటిద్వారా వివిధ శాఖల పరిధిలో అందుబాటులో ఉన్న పథకాలు, వాటిని సద్వినియోగం చేసుకునేందుకు అందుబాటులో ఉన్న మార్గాలపై అవగాహన కల్పించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను గుర్తించి ప్రోత్సహించేందుకు ఇగ్నైట్ సెల్ ఉపయోగపడుతోంది. సంపూర్ణతా అభియాన్ 2.0కు సంబంధించి థీమ్ వారీగా పోస్టర్లను, లోగోను ఆవిష్కరించారు.

కార్యక్రమంలో ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీఈవో ఎల్.చంద్రకళ, ఐసీడీఎస్ పీడీ రుక్సానా సుల్తానా బేగం, పశు సంవర్ధక అధికారి డా. ఎం.హనుమంతరావు, ఎంపీడీవో డి.శకుంతల, ఏబీపీ బ్లాక్ కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.




# అమరజీవి, చుండూరు వెంకటరెడ్డి సేవలు చిరస్మరణీయం

**ఘనంగా 45వ సంస్మరణ సభ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, మహిళలకు వస్త్ర వితరణ దుర్గగుడి చైర్మన్ బొర్రా గాంధీ ఈవో శ్రీనానాయక్**



**విజయవాడ పశ్చిమ జనవరి 31 (మనం న్యూస్ )** ధర్మదాత, విద్యా ప్రధాత, అపర కర్ణుడు చుండూరు వెంకటరెడ్డి (సి.వి. రెడ్డి) 45వ సంస్మరణ సభ శనివారం విజయవాడలోని సి.వి. రెడ్డి చారిటీస్ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగింది. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) అధ్యక్షత వహించగా, ఆలయ ఈవో శ్రీ శీనా నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

అనంతరం సి.వి. రెడ్డి విగ్రహానికి చైర్మన్, ఈవో, ధర్మకర్తల మండలి సభ్యులు పూలమాలలు సమర్పించినివాళు లర్పించారు.

ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ "మనిషి మరణించినా ఆయన చేసే ధర్మం బ్రతికే ఉంటుంది" అనడానికి చుండూరు వెంకట రెడ్డి ఒక నిలువెత్తు నిదర్శనం. ఆయన ఒక వ్యక్తి కాదు, విజయవాడ గడ్డపై మొలిచిన ఒక 'సేవా వృక్షం' అని అన్నారు. సి.వి. రెడ్డి విజయవాడ నగరానికి చేసిన సామాజిక సేవలను చైర్మన్ కొనియాడారు. ఆలయ ఈవో శీనా నాయక్ మాట్లాడుతూ సి.వి. రెడ్డి ప్రత్యేకత ఏమిటంటే, ఆయన తన సంపాదనను తన కుటుంబం కోసం దాచుకోకుండా, సమాజం కోసం 'ట్రస్ట్' రూపంలో ధారపోశారు. స్వార్థం లేని సేవ చేయడం వల్లే, ఆయన మరణించి 45 ఏళు దాటినా, నేటికీ ప్రభుత్వం, దేవస్థానం ఆయనకు అధికారికంగా సంస్మరణ సభలు నిర్వహిస్తున్నారని, సివి రెడ్డి వలే విద్యార్థులు ఎదిగి దాన గుణం అలవర్చుకొని సమాజానికి మేలు చేయాలని అన్నారు. ఆలయ ప్రజాసంబంధాల అధికారి, సహాయకార్యనిర్వాహణాధికారి డాక్టర్ కె. గంగాధర్ మాట్లాడుతూ విజయవాడతో పాటు వివిధ ప్రాంతాలలో ఎన్నో విద్యా సంస్థలను, సత్రాలను స్థాపించి వేలాది మంది విద్యార్థులకు, నిరుపేదలకు అండగా నిలిచిన సివి రెడ్డి ఆశయాలు నేటికీ స్ఫూర్తిదాయకమని,ఆ రోజుల్లోనే చదువు విలువను గుర్తించిన మహానుభావుడు అయిన సివిరెడ్డి "డబ్బు లేక ఏ బిడ్డ చదువు ఆగకూడదు" అనే సంకల్పంతో వేలాది మంది పేద విద్యార్థులకు ఆయన ఆర్థికంగా అండగా నిలిచారని పేర్కొన్నారు. ధర్మకర్తలమండలి సభ్యుడు బి. ధర్మారావు మాట్లాడుతూ విజయవాడ నగరానికి విద్య కోసం, కనకదుర్గమ్మ దర్శనం కోసం వచ్చే పేదలకు వసతి పెద్ద సమస్యగా ఉండే రోజుల్లో ఆ సమస్యను తీర్చడానికి ఆయన నగరంలోని కీలక ప్రాంతాల్లో సత్రాలు, ధర్మశాలలు నిర్మించారని అన్నారు.

ఎస్ ఎస్ ఆర్ ఒసివి ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి, దేవస్థానం పూర్వ ధర్మకర్త జి. పద్మ శేఖర్ మాట్లాడుతూ మహిళా అభ్యున్నతికి సివి రెడ్డి కృషి చేశారని, ? మహిళల గౌరవాన్ని కాపాడటం, వారికి వస్త్ర దానం చేయడం వంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో స్త్రీల పట్ల తనకున్న గౌరవాన్ని చాటుకున్నారని అన్నారు.

ఈ సందర్భంగా సంస్మరణ సభను పురస్కరించుకుని చుండూరు వెంకట రెడ్డి సేవా దృక్పథాన్ని కొనసాగిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించారు.

**విద్యార్థి వేతనాలు:** వేద పాఠశాల విద్యార్థులకు మరియు నగరంలోని పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ఉన్నత చదువుల నిమిత్తం ఉపకార వేతనాలను చైర్మన్, ఈవో అందజేశారు.

**వస్త్ర వితరణ**: పేద మహిళలకు చీరల పంపిణీ చేశారు.

**అన్నప్రసాదం:** కార్యక్రమం అనంతరం విచ్చేసిన భక్తులకు, అతిథులకు భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ జరిగింది.

ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు. బడేటి ధర్మారావు, అవ్వారు శ్రీనివాసరావు, గూడపాటి సరోజినీ దేవి, ప్రత్యేక ఆహ్వానితులు వెలగపూడి శంకరబాబు, ఆలయ సహాయ కమీషనర్ సి హెచ్ రంగారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. రాంబాబు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పి. సుధారాణి, పి. చంద్రశేఖర్, ఎన్. రమేష్ బాబు, ఎం. తిరుమలేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# పలు ఏరియాలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న లంక లితీష్




**మైలవరం జనవరి 31 మనం న్యూస్:** స్థానిక మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు పలు ఏరియాలో ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు హయాంలో గత ప్రభుత్వ మాదిరిగా కాకుండా ప్రభుత్వ ఏర్పడిన నుండి సమయానికి పెన్షన్ పంపిణీ చేస్తూ రాష్ట్రంలోనే భారీ స్థాయిలో కొత్త పెన్షన్ లను పెంచి ఇస్తున్నందుకు గాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జల్లి కృష్ణ, దూరు బాలకృష్ణ, అట్ల తిరుపతిరావు, కోడి రెక్కల వెంకయ్య, బుద్దే యోహాను, తెనాలి అర్జున్ రావు, యడ్లపల్లి శ్రీను, యడ్లపల్లి గోవింద్, నూతక్కి సతీష్, మిర్యాల దుర్గారావు, మహంకాళ పుల్లమ్మ, మహంకాళ సత్యం, కొండపల్లి రామకృష్ణ, శీలం బాబు, వేముల దుర్గారావు, వేముల గోపి, సభావత్ సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్: విజయవాడ ట్రాఫిక్ విభాగం హెల్మెట్ పైఅవగాహనా కార్యక్రమం

**విజయవాడ సెంట్రల్ జనవరి 31 (మనం న్యూస్)** నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, ఆదేశాలు మేరకు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్ విభాగం) షెరిన్ బేగం, నాయకత్వంలో అజిత్ సింగ్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పైపుల రోడ్డు జంక్షన్ వద్ద ఇన్‌చార్జ్ ట్రాఫిక్ సీఐ కె. కిషోర్ బాబు ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ మరియు సిబ్బంది వాహనదారులకు వాహనం నడిపే సమయంలో హెల్మెట్ పెట్టుకోవడం వల్ల కలుగు ప్రయోజను వినూత్నంగా కరాటే స్కూలు పిల్లలతో వివరించారు మరియు వాహనం నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం విధిగా భావించాలిఅని అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, ప్రమాద రహిత రవాణాకు సహకరించాలని విజయవాడ ట్రాఫిక్ పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తోంది.



# జగ్గయ్యపేటలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం

**జగ్గయ్యపేట జనవరి 31 మనం న్యూస్ :** పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కె డి సి సి బ్యాంకు చైర్మన్ మాజీ మంత్రి నెట్టెం రఘురాం పాల్గొని లబ్ధిదాబి దారులకు ఫేంక్షన్లను అందించారు.

జగ్గయ్యపేట పట్టణంలోని 10వ వార్డు, చిరునగర్‌లో అర్హులైన లబ్ధిదారుల కోసం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ మరియు వార్డ్ కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నెట్టెం రఘురామ్ లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి వారిని వ్యక్తిగతంగా కలిశారు. వారి సమస్యలు, అవసరాలు మరియు అభ్యర్థనలను గమనించి, వ్యక్తిగతంగా పెన్షన్ నగదు అందజేశారు. లబ్ధిదారుల సమస్యలపై చూపిన ప్రత్యేక శ్రద్ధ, వారిలో నమ్మకం మరియు సంతృప్తిని పెంపొందించింది.

ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం కావటంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులకు పెన్షన్లను ఒక రోజు ముందుగా పంపిణీ చేయడం జరిగింది.నెట్టెం రఘురామ్ ఎమ్మెల్యేగా



ఉన్నప్పుడు చిరునగర్‌లో ఇళ్ల పట్టాలు మంజూరు చేశారని ఈ సందర్భంగా ప్రజలు గుర్తు చేసుకున్నారుఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరాం మాజీ కౌన్సిల్ కోరుకూటి సైదులు కొర్ర కూటి బొబ్బిలి తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నం రైల్వే ప్రయాణికుల సమస్యలు త్వరలో పరిష్కరిస్తాం......

మొదటి పేజీ తరువాయి

100 సంవత్సరాలు చరిత్ర కలిగిన మచిలీపట్నం రైల్వే స్టేషన్ బ్రిటిష్ కాలంలో మార్మగోవా వరకు రైలు నడిపిందని కాలానుగుణంగా పలు రైలు రద్దు కావడం వలన రైల్వే ప్రయాణం ఇబ్బంది పడుతున్నారని బాలాజీ తెలియజేశారు.

జిల్లా ముఖ్య కేంద్రంలో ఉన్న మచిలీపట్నం రైల్వే స్టేషన్ మచిలీపట్నం, పామర్రు, అవనిగడ్డ, పెడన నియోజకవర్గాలకు చెందిన సుమారు పది లక్షల మందికి అనుకూలం ఉండే స్టేషన్ అని బాలాజీ తెలియజేశారు. మచిలీపట్నం రేపల్లె మార్గానికి వెంటనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని బాలాజీ కోరారు. పినాకిని, శాతవాహన రైలులో ఒక రైలు ని మచిలీపట్నం నుంచి బయలుదేరే విధంగా చర్యలు తీసుకోవాలని బాలాజీ కోరారు. అన్ని సమస్యలపై జిఎం సంజయ్ కుమార్ స్పందించి త్వరితగతిన అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో లంకిశెట్టి తో పాటు నోబెల్ కాలేజీ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు న్యాయవాది జే. సువర్ణ రాజు అరేసేపల్లి సొసైటీ మాజీ సీఈవో ఎం. వి.వి. రామాంజనేయులు బాబు, సామాజిక కార్యకర్త సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై సరైన అవగాహన ముఖ్యం

## సాంకేతికత వినియోగం, భద్రత విషయంలో జాగ్రత్తగా ఉండాలి.జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ పశ్చిమ జనవరి 31 (మనం న్యూస్ )** ప్రస్తుత సాంకేతిక యుగంలో టెక్నాలజీ మన జీవితాలను సులభతరం చేస్తున్నప్పటికీ, అదే సమయంలో సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆందోళన వ్యక్తం చేశారు. సాంకేతికతను వినియోగించే ప్రతిఒక్కరూ అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని, సైబర్ భద్రత విషయంలో రాజీపడొద్దని స్పష్టం చేశారు. శనివారం కేబీఎన్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగం, నక్ష్ ఫౌండేషన్ (ప్రాజెక్ట్ సైబర్ షీల్డ్ ఇనీషియేటివ్) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన వర్క్‌షాప్‌లో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మనం చేసే ప్రతి ఆన్‌లైన్ చర్యపై పూర్తి అవగాహనతో ముందుకు సాగాలని సూచించారు. చిన్న పొరపాటు కూడా సైబర్ నేరగాళ్లకు అవకాశం కల్పించి, మన కష్టార్జితాన్ని కోల్పోయే పరిస్థితికి దారితీయవచ్చని హెచ్చరించారు. ప్రత్యేకంగా ఆన్‌లైన్ బ్యాంకింగ్, యూపీఐ లావాదేవీలు, ఈ–కామర్స్ కొనుగోళ్లు, సోషల్ మీడియా వినియోగం విషయంలో అప్రమత్తత చాలా అవసరమని తెలిపారు. తెలియని నంబర్ల నుంచి వచ్చే కాల్స్, మెసేజ్‌లు, ఈమెయిల్స్‌కు స్పందించకుండా ఉండాలని, అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయరాదని సూచించారు. ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోకూడదని స్పష్టం చేశారు. ఈ వయసు ఆ వయసు అనే తేడా లేకుండా ఏ వయసు వారైనా తప్పనిసరిగా సైబర్ భద్రతపై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు సాంకేతికతను సమర్థంగా ఉపయోగించడమే కాకుండా,



దాని భద్రతా అంశాలపై కూడా పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు.

సైబర్ నేరాల నివారణలో అవగాహనే ప్రధాన ఆయుధమని, ఇలాంటి వర్క్‌షాప్‌లు విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, సైబర్ భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని డీసీపీ కృష్ణప్రసన్న తెలిపారు.

కార్యక్రమంలో కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, కార్యదర్శి టి.శ్రీనివాస్, ఏవో వి.నారాయణరావు, డీసీపీ కృష్ణ ప్రసన్న, నక్ష్ ఫౌండేషన్ ఫౌండర్ రిషబ్ సింగ్, కో ఫౌండర్ రాషి భాటియా, ప్రాజెక్ట్ సైబర్ షీల్డ్ సౌత్ జోనల్ కోఆర్డినేటర్ యశశ్విని, విద్యార్థులు హాజరయ్యారు. సైబర్ నేరాల నుంచి తమను తాము ఎలా రక్షించుకోవాలన్న అంశాలపై విద్యార్థులు స్పష్టత పొందారు.

# సంక్షేమ పథకాల అమలుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి తో పని చేస్తుంది


## తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వై వి బి రాజేంద్ర ప్రసాద్

**ఉయ్యూరు జనవరి 31 (మనం న్యూస్) :** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. ఎనిమిది,పదకొండు,పంతొమ్మిదోవ వార్డులలో ఇంటింటికి వెళ్లి పెన్షన్లు లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాల అమలులో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని అందువలనే నెల మొదటి తేదీ ఆదివారం అవడంవలన ఒక రోజు ముందుగానే ముప్పై ఒకటవతేదినే పెన్షన్లు పంపిణీ చేసిందని, లోటు బడ్జెట్ ఉన్నాగాని కూటమి సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు గా ముందుకు సాగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు తన దృష్టి తీసుకొచ్చారని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండవ జయదేవ్, సయ్యద్ అజ్మతుల్లా, కునపరెడ్డి వాసు, చలపాతి శ్రీను,తెనాలి పద్మ, చిరంజీవి,జరీనా బేగం, నజీర్,భాస్కర్ రావు,తోట శ్రీను,నరేష్,బోనంగి సత్యనారాయణ,పేరేపి నరేష్, ఇర్ఫాన్, కరీం బెగ్,కొల్లా లక్ష్మి, జబి,రసూల్ ,ఆయా వార్డుల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మచిలీపట్నం రైల్వే స్టేషన్ ను తనిఖీ చేసిన విజయవాడ రైల్వే డివిజన్ జిఎం..

**మచిలీపట్నం జనవరి 31 మనం న్యూస్ :** మచిలీపట్నం రైల్వే స్టేషన్ ను దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ జిఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ మరియు అధికారుల బృందం సేఫ్టీ మరియు సెక్యూరిటీ తనిఖీలలో భాగంగా పెద్దకరగ్రహారం రైల్వే సిగ్నలింగ్ పాయింట్ మరియు మచిలీపట్నం రైల్వే స్టేషన్ ను తనిఖీ చేశారు. సికింద్రాబాద్ జోన్ పరిధిలో మచిలీపట్నం రైల్వే స్టేషన్ ఏపీ ఎస్ ఎస్ ద్వారా అభివృద్ధి పనులు ను పరిశీలించారు. రైల్వే స్టేషన్లో ఎఫ్ఓబి మరియు లిఫ్ట నిర్మాణం జరుగుతున్న తీరును పరిశీలించి ప్రయాణికులకు ఉపయోగపడే విధంగా పలు సూచనలు చేశారు. విజయవాడ రైల్వే డివిజన్ జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ మనం న్యూస్ తో ప్రత్యేకంగా మాట్లాడుతూ, సేఫ్టీ మరియు సెక్యూరిటీ తనిఖీలలో భాగంగా మచిలీపట్నం రైల్వే స్టేషన్ ని సందర్శించడం జరిగిందని తెలిపారు. మచిలీపట్నం రైల్వే స్టేషన్ అమృత్ భారత్ స్టేషన్ స్కీం పథకంలో భాగంగా అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం 20 కోట్లు కేటాయించిందని, నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. త్వరలో ఎఫ్ఓబి మరియు రెండు లిఫ్టలు ప్రయాణికులకు అందుబాటులోనికి వస్తాయని, దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులు రైల్వే స్టేషన్లో బస చేయడానికి వీలుగా డార్మెటరీ నిర్మాణం, రెండు కారు షెడ్లు సిబ్బంది కోసం రూములు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా పలు సూచనలు చేసి అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. ప్రయాణికుల సౌలభ్యం కోసం సౌత్ సెంట్రల్ రైల్వే నిరంతరం పనిచేస్తుందని తెలిపారు.



# ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేసిన నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరు బోతు రమణారావు



**విజయవాడ సెంట్రల్ జనవరి 31 (మనం న్యూస్ )** తెలుగుదేశం పార్టీ,కూటమి ప్రభుత్వం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 57వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరీ పేట ఎన్టీఆర్ నగర్ నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్దిదారులకు పెన్షన్లను అందచేసిన ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు.రమణారావు ఈ కార్యక్రమంలో కబీర్, ఇమ్మనుయేల్,రాజు, శివ,సాంబ శివరావు, మల్లేశ్వర రావు మహిళలుశృతి,లీల, రాణి, సరోజిని, ఈశ్వరి,రేణుక,సాయి, శైలజ మరియు సచివాలయ సిబ్బంది తదితరులు హాజరయ్యారు. ఎచ్చెర్ల.అనిల్ కుమార్ నాగవంశం సాధికార సమితి స్టేట్ సోషల్ మీడియా కో–ఆర్డినేటర్

# చిట్టినగర్ వెంకటేశ్వర స్వామి గుడిలో పరిహార పూజలు చేసిన మాజీ మంత్రి వెలంపల్లి

**విజయవాడ పశ్చిమ జనవరి 31 (మనం న్యూస్ )** చంద్రబాబు చేసిన తప్పులకి రాష్ట్ర ప్రజల మీద కోపగించుకోవద్దు అని వెంకటేశ్వర స్వామిని వేడుకున్నాం వెలంపల్లి. చంద్రబాబు పవన్ కళ్యాణ్ లోకేష్‌లు హిందువుల ద్రోహులు అన్నారు–లడ్డుపై రాజకీయం చేసిన పవన్ కళ్యాణ్ ఎక్కడ – వెలంపల్లి చంద్రబాబు పవన్ కళ్యాణ్ లోకేష్ లు హిందువులకు క్షమాపణ చెప్పాలి చంద్రబాబు ఇలాంటి అపచారాలు చేయడంలో సీనియర్. ఏఆర్ డైరీ ఎవరు హయాంలో వచ్చింది శాంపిల్స్ ఏవరి హయాంలో తీశారు– వెలంపల్లి సిట్ ఇచ్చిన నివేదికపై ఎందుకని మౌనం వహిస్తున్నారు
ఎన్ని ఫ్లెక్సీలు కట్టిన ప్రజలు భక్తులు నమ్మరు – వెంకటేశ్వర స్వామిని అవమానించడం హేయం– వెలంపల్లి. తిరుమల లడ్డుపై చంద్రబాబు చేసిన ఘోర అపచారాకు వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గం ఆధ్వర్యంలో స్థానిక చిట్టినగర్ లో గల శ్రీ పద్మావతి గోదాదేవి సమేత గరుడచలస్థిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో పరిహార పూజలు నిర్వహించారు. ఈరోజు కార్యక్రమంలో మాజీ



దేవాదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని వెంకటేశ్వర స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వెలంపల్లి మాట్లాడుతూ దేవదేవుడైన వెంకటేశ్వర స్వామి యొక్క పవిత్రతను దెబ్బతీసే విధంగా తిరుపతి లడ్డులో జంతువుల కొవ్వు, పంది కొవ్వు, చేప నూనె అని చెప్పని సాక్షాత్తు ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్,సకల శాఖా మంత్రిగా ఉన్న నారా లోకేష్,కూటమిలో ఉన్న నాయకులందరూ కూడా తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క పవిత్రతను దెబ్బతీసే విధంగా లడ్డు ప్రసాదాన్ని అవమానించే విధంగా చాలా దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నారన్నారు. చాలా బాధేస్తోందన్నారు. ఒక ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి ఉండి మీకు ఎక్కడైనా పొరపాటు జరిగితే దాన్ని ఎంక్వయిరీ చేసి దాని మీద చర్యలు తీసుకోవాల్సిన పొజిషన్ లో ఉన్న ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీల నాయకుల సమావేశంలో తిరుపతి లడ్డులో జంతు కొవ్వు కలిసింది,పంది కొవ్వు కలిసింది అని చెప్పడం అనేది చాలా బాధాకరమన్నారు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే కదా ఆయిల్ శాంపిల్స్ తీసింది. ఏఆర్ డెయిరీ అనేది ఎప్పటి నుంచి ప్రొడక్షన్ మొదలైంది ఈ ప్రభుత్వం వచ్చాకే కదా ఫస్ట్ ప్రొడక్షన్ వచ్చింది. మరి అటువంటిది ఏదైనా తప్పు జరిగితే ఈ కూటమి ప్రభుత్వానిది అవుతుంది కదా అని అన్నారు. చంద్రబాబు నాయుడు ఎందుకు జగన్మోహన్ రెడ్డి పేరు చెప్తారో తెలపలన్నారు. నాలుగు శాంపిల్స్ పంపించారే గుజరాత్ లో ఒక నేషనల్ ల్యాబ్ కి అదేవిధంగా హర్యానాలో ఉన్న నేషనల్ ల్యాబ్ కి. రెండిట్లో కూడా ఎక్కడా కూడా పంది కొవ్వు లేదని చెప్పి అంత సర్టిఫికేట్ క్లియర్ గా ఇస్తే ఇంకా మీరు ఫ్లెక్సీలు పెట్టుకొని జగన్మోహన్ రెడ్డి మీద ఉన్న వ్యతిరేకతతి మీరు ఎవరిని అవమానిస్తున్నారూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అవమానిస్తున్నారా లేదే జగన్మోహన్ రెడ్డి ని అవమానిస్తున్నారా లేదే! సాక్షాత్తు తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వర స్వామిని అవమానిన్నున్నారన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో ఏ విధంగా దైవ ప్రతిభ ఉంటుందో అదే విధంగా ఇక్కడ దైవ విగ్రహం ఉంటుందన్నారు అందుకని మేము ఇక్కడికి వచ్చి అందరం మొరపెట్టుకున్నాం అని తెలిపారు. అయ్యా స్వామి ఈ తప్పులను క్షమించండి. చంద్రబాబు చేసిన తప్పులకి రాష్ట్ర ప్రజల మీద ఎక్కడా కూడా మీరు కోపగించుకోవద్దు అని వేడుకున్నాం అని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బాపులపాడు గ్రామ పంచాయతీ గ్రేడ్ వన్ సెక్రటరీ

## *శేష పుర్ణేశ్వరి కి ప్రతిభ అవార్డ్*

**హనుమాన్ జంక్షన్ : జనవరి 31 ( మనం న్యూస్ ):** మండల కేంద్రమైన బాపులపాడు గ్రామ పంచాయతీ గ్రేడ్ 1 సెక్రటరీ బి. శేష పుర్ణేశ్వరిని ప్రభుత్వం అధికారికంగా గుర్తించింది. విధి నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచినశీదుకు,అలాగే బాపులపాడు పంచాయతీ లో విశేషమైన సేవలందించినందుకు 2026 గణతంత్ర దినోత్సవం సందర్భంగా మచిలీపట్నం లో జిల్లా కలెక్టర్ బాలాజీ ఐ ఎ యస్, జిల్లాఎస్ పి విద్యాసాగర్ నాయుడు ఐ పి ఎస్ ,జిల్లా పంచాయతీ అధికారి అరుణ చేతుల మీదుగా అవార్డ్ అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పలువురు అధికారులు, సిబ్బంది ఆమెను అభినందించారు.



# పదవ తరగతి, ఇంటర్ పరీక్షల ఫలితాల నేపథ్యంలో శబ్ద నియంత్రణకు పోలీసుల సూచనలు



**మచిలీపట్నం జనవరి 31 మనం న్యూస్ :** పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి సారించేలా అనుకూల వాతావరణం కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని జిల్లా పోలీస్ శాఖ తెలియజేస్తోంది. ఈ సందర్భంగా ప్రార్థనా స్థలాల వద్ద(దేవాలయాలు, మసీదులు ,చర్చిలు) వద్ద పరిమితికి మించి శబ్దాలు చేస్తూ మైకుల వినియోగం చేయవద్దని, విద్యార్థుల చదువుకు ఆటంకం కలిగించే విధంగా శబ్ద కాలుష్యానికి పాల్పడకూడదని సూచిస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరిస్తూ,రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు 'సైలెన్స్ అవర్స్'గా పరిగణించి, పరీక్షలు పూర్తయ్యే వరకు మైకులు, లౌడ్ స్పీకర్లు, సౌండ్ సిస్టమ్స్ ఉపయోగించి ప్రార్థనలు లేదా ఇతర కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లయితే సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించింది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా పోలీస్ శాఖ ప్రజలను కోరుతోంది.

## ఒక రోజు ముందే పెన్షన్ల పంపిణీ.. కానూరులో ఎన్టీఆర్ భరోసా పండుగ

### గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం జనవరి 31 (మనం న్యూస్):** మచిలీపట్నం రూరల్ మండలం కానూరు గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లను గణనీయంగా పెంచామని తెలిపారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా మహానేత నందమూరి తారక రామారావు గారు పింఛన్ పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు.

సాధారణ పింఛన్లను రూ. 3,000 నుంచి రూ. 4,000కు పెంచామని, దివ్యాంగులకు రూ. 3,000 నుంచి రూ. 6,000కు, డయాలసిస్ రోగులకు రూ. 10,000కు, పూర్తిగా బెడ్‌పై ఉన్నవారికి రూ. 15,000 కు పెంచినట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం రూ. 1,000 పింఛన్ పెంచడానికి ఐదేళ్లు తీసుకుందని విమర్శించారు. చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాకముందే రూ. 4,000 పింఛన్ అమలు చేశారని తెలిపారు. రూ. 4,000 పింఛన్ తీసుకుంటున్న అవ్వ--తాతల కళ్లల్లో ఆనందం కనిపిస్తోందని, దివ్యాంగులకు రూ. 6,000 పింఛన్ కుటుంబాలకు ఆర్థిక భరోసాగా మారిందని అన్నారు.

ప్రజల సంక్షేమం కోసం ఎంతటి ఆర్థిక భారమొచ్చినా భరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రతి నెలా ఎటువంటి జాప్యం లేకుండా లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛన్లు అందించడం వల్ల వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర చడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, అధిక పింఛన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. ఒకటో తేదీకి ముందే పింఛన్లు అందజేస్తూ పేదల ఆదాయాన్ని పెంచుతున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సెక్రటరీ రామ్ సుబ్బారావు, దివి మహేష్, పీత రాము, బొమ్మిడి ఏడుకొండలు, బొలిశెట్టి నాని, మోపిదేవి కృష్ణ, మోకా వెంకన్న, బోట్ల సాయి, గోకపై విజయ్ కుమార్, జొన్నాల నాగమల్లేశ్వరరావు, కనపబత్తుల పాము తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆంబోతు రాంబాబుని అరెస్టు చేయాలి...

### లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్



**విజయవాడ తూర్పు జనవరి 31 (మనం న్యూస్ )** ఎన్టీఆర్ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయి రాం ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ మాజీ మంత్రి అంబటి రాంబాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పై చేసిన అసభ్య పదజాలాలను తీవ్రంగా ఖండించారు. ప్రజాక్షేత్రంలో ఉన్న వ్యక్తులు ఇటువంటి భాష మాట్లాడటం చూసి రాష్ట్ర ప్రజలు చిదరించుకుంటున్నారన్నారు. అంబటి రాంబాబు అన్నం తింటున్నాడా... అశుద్ధం తింటున్నాడా అని ఎద్దేవా చేశారు. దేవ దేవుడు, కలియుగ దైవం, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం తిరుమల తిరుపతి ప్రసాదం లడ్డూలో కల్తీ నెయ్యి కలిసిన ఘటనలో సిట్ ఇచ్చిన రిపోర్టును ప్రజల మదిలో నుండి పక్కదారి పట్టించడానికి జగన్ రెడ్డి, రోజా ,అంబటి లాంటి వైసీపీ నాయకులు ఆడుతున్న డ్రామాలు అన్నారు. రాజకీయ కురువృద్ధుడు, జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న నాయకుడు, నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయిన నారా చంద్రబాబునాయుడు పై అంబటి రాంబాబు మాట్లాడిన మాటలు జుగుప్సా కరంగా ఉన్నాయన్నారు. ప్రజాసేవ చేయ డానికి రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సమస్య లపై పోరాడాలి తప్ప నోటికొచ్చిన బూతులు మాట్లాడితే రాష్ట్ర ప్రజలు చెప్పుల తో కొడతా రని హెచ్చరించారు. ఇప్పటికే ప్రజలతో ఛీ కొట్టించుకొని వైసీపీ పార్టీ 151 నుండి 11 సీట్లకు పడిపోయిందని, జీర్ణించుకోలేని జగన్ రెడ్డి, వైసీపీ నాయ కులు అచ్చోసిన ఆంబోతులు మాదిరిగా రోడ్లపైకి వచ్చి బూతు పురాణం మొదలుపెట్టారన్నారు. అంబటి రాంబాబు నిజస్వరూపం బయటపడింది అన్నారు. రాజ్యాంగబద్ధ పదవులు అనుభవించిన వ్యక్తులు ఇటువంటి మాటలు మాట్లాడితే సభ్య సమాజంలో నవ్వులపాలు అవ్వక తప్పదని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం, విచ్చలవిడిగా నోటికి హద్దు లేకుండా మాట్లాడే వ్యక్తులను, మాట్లాడిన వ్యక్తులపై ఉదాసీన వైఖరి చూపకుండా ఇకనైనా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని తగిన గుణపాఠం చెప్పేలాగ వ్యవహరించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మనిముక్కు శ్రీనివాస్ యాదవ్, ఎన్టీఆర్ జిల్లా బీసీ గౌడ్ సాదికారిక కన్వీనర్ పామర్తి కిషోర్ బాబు,, జాస్తి సురేష్, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి బత్తుల దుర్గారావు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై ఉద్యోగుల పదవీ విరమణ



**విజయవాడ ఇంద్రకీలాద్రి జనవరి 31 (మనం న్యూస్ )** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి పై సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగుల వీడ్కోలు సభ శనివారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది. మల్లేశ్వర మహా మంటపంలోని 6వ అంతస్తులో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొని రిటైర్ అవుతున్న సహచర ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. భక్తుల సేవలో తరించడం వీరి అదృష్టమని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బండారు రాంబాబు అన్నారు. పదవీ విరమణ పొందుతున్న పి. ప్రసాద్ (డ్రైవర్) మరియు ఎం. ఆదిలక్ష్మి (రికార్డ్ అసిస్టెంట్) ల సేవలను కొనియాడారు.

లోకమాత కనకదుర్గమ్మ సన్నిధిలో దశాబ్దాల కాలం పాటు విధులు నిర్వహించడం సామాన్యమైన విషయం కాదని, ఇది వారి పూర్వజన్మ సుకృతమని ఆయన పేర్కొన్నారు. ఎంతోమంది భక్తులు వచ్చే ఈ పుణ్యక్షేత్రంలో, నిరంతరం అంకిత భావంతో పనిచేసి ఏ మచ్చా లేకుండా పదవీ విరమణ చేయడం అభినందనీయమన్నారు.

పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులను దేవస్థానం మర్యాదలతో, శాలువాలు మరియు జ్ఞాపికలతో అధికారులు ఘనంగా సత్కరించారు. అమ్మవారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేసి వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందు తున్న సిబ్బంది మాట్లాడుతూ.. అమ్మవారి సేవలో ఇన్నేళ్లు గడపడం తమ జీవితానికి దక్కిన గొప్ప వరమని, అధికారుల సహకారం మరువలేనిదని భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ బి వి రెడ్డి, ఎన్. రమేష్ బాబు, డాక్టర్ కె. గంగాధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వి. కోటేశ్వరరావు, పర్యవేక్షకులు డివివి సత్యనారాయణ, రాజు, ట్రాన్స్పోర్ట్, ఇంజినీరింగ్ సిబ్బంది మరియు అర్చక స్వాములు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి

### రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి టీడీపీ. బొప్పన భవకుమార్ డిమాండ్

**విజయవాడ తూర్పు జనవరి 31 (మనం న్యూస్)** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై చేసిన వ్యాఖ్యలపై. పడమట ఎన్టీఆర్ సర్కిల్ వద్ద అంబటి చిత్ర పటాలను తగలబెట్టిన టిడిపి నాయకులు. అంబటి రాంబాబు అనుచిత వ్యాఖ్యలపై పటమట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు. ధర్నాలో పాల్గొన్న గద్దె క్రాంతి, టిడిపి కార్పొరేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు. ప్రజాస్వామ్యంలో వైసిపి నేతలు అనుసరిస్తున్న బూతు రాజకీయాలకు చోటు లేదు. సంస్కార హీనంగా అసభ్యకరమైన, అశ్లీల పదజాలంతో సీఎం చంద్రబాబు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసిపి నాయకుడు అంబటి రాంబాబు పై తక్షణం చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొప్పన భవకుమార్ డిమాండ్ చేశారు. ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు అంబటి రాంబాబు అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ. శనివారం పటమట ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర టిడిపి నాయకులతో ధర్నా చేపట్టారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అంబటి రాంబాబు చిత్ర పటాలను చీపురుతో కొట్టి దగ్ధం చేశారు. అనంతరం టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి బొప్పన భవకుమార్, టిడిపి యువనాయకుడు గద్దె క్రాంతి, రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ, కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి పటమట పోలీసు స్టేషన్ లో అంబటి రాంబాబు పై ఏసిపి దామోదర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి బొప్పన భవకుమార్ మాట్లాడుతూ ప్రజలు ఛీత్కరించుకున్న వైసిపి నేతలకు ఇంకా బుద్ధి రాలేదని....సీఎం చంద్రబాబు నాయుడును ఉద్దేశించి వాడిన అసభ్య పదజాలం అంబటి నీచత్వానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. వైసిపి ఒక రాజకీయ పార్టీ కాకుండా...గుండాలు, అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిందని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబు అంతు తేల్చే వరకు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎవరు నిద్రపోరని హెచ్చరించారు. అంబటి రాంబాబు ఒక సైతాన్ అంటూ....వైసిపి తో పాటు ఆ పార్టీ నాయకులు చరిత్ర హీనులుగా మిగలటమే కాకుండా కాలగర్బంలో కలిసిపోయే రోజులు దగ్గరలో వున్నాయన్నారు. పోలవరం డ్యాం గురించి, క్యూసెక్కులు, కాఫర్ డ్యామ్ అంటే కూడా తెలియని వ్యక్తి రాష్ట్రానికి వైసీపీ హయాంలో జలవనరులల శాఖ మంత్రిగా చేయడం రాష్ట్ర ప్రజల దురదృష్టం అన్నారు. మహిళలు అంటే అతనికి ఎంత గౌరవం కూడా అరగంట, గంట అంటూ మాట్లాడిన సంభాషణలు కూడా రాష్ట్ర ప్రజలందరూ విన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.



## మహిళల ఆర్థిక స్వాలంబనకు కేశినేని ఫౌండేషన్ అండగా వుంటుంది. జానకి లక్ష్మి



**విజయవాడ తూర్పు జనవరి 31 (మనం న్యూస్ ) :** ఎన్.ఐ.ఆర్.డి లో శిక్షణ పొందుతున్న మహిళలను కలిసి స్ఫూర్తి. శిక్షణ తీసుకుంటున్న 50 మంది ఎస్. హెచ్.జి మహిళలకు కేశినేని జానకీ లక్ష్మీ సర్టిఫికేట్లు అందజేశారు ఎన్.ఐ.ఆర్.డి లో జ్యూట్ అండ్ కాటన్ బ్యాగ్స్ హెర్బల్ ప్రొడక్ట్స్ పై 4వ రోజు శిక్షణ ఎస్. హెచ్.జి మహిళలు స్వయం సమృద్ధి వైపు అడుగులు వేయాలి కేశినేని ఫౌండేషన్ మరియు ఎన్.ఐ.ఆర్.డి ద్వారా పొందిన శిక్షణతో జీవనోపాధి మెరుగుపర్చుకోవాలి కేశినేని ఫౌండేషన్ చైర్మన్, ఎంపీ కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకి లక్ష్మీ ఆకాంక్ష. మహిళల ఆర్థిక స్వతంత్రతే కుటుంబం, సమాజం ,రాష్ట్ర అభివృద్ధికి పునాది. ఎస్. హెచ్.జి మహిళలు స్వయం సమృద్ధి వైపు ధైర్యంగా అడుగులు వేయాలి. ఎంపీ కేశినేని శివనాథ్, కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్.ఐ.ఆర్.డి సహకారంతో అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణను వినియోగించుకుని జీవనోపాధిని మెరుగుపర్చుకోవాలని ఫౌండేషన్ చైర్మన్, ఎంపీ కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకి లక్ష్మీ ఆకాంక్షించారు. హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి ప్రధాన కార్యాలయంలో జనవరి 28వ తేదీ నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు ఐదు రోజుల పాటు సాగుతున్న జ్యూట్ అండ్ కాటన్ బ్యాగ్స్ హెర్బల్ ప్రొడక్ట్స్ నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమంలో శిక్షణ తీసుకుంటున్న ఎన్టీఆర్ జిల్లా ఎస్. హెచ్.జి కి చెందిన 50 మంది మహిళలను కేశినేని జానకి లక్ష్మీ శనివారం కలిశారు. ఈ మేరకు ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయం శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి లో గత మూడు రోజులుగా ఎస్. హెచ్.జి మహిళలు పొందుతున్న శిక్షణ వివరాలను జానకీ లక్ష్మీ వారిని అడిగి తెలుసుకున్నారు. అలాగే జ్యూట్ అండ్ కాటన్ బ్యాగ్స్ హెర్బల్ ప్రొడక్ట్స్ తయారీ పై తాము పొందుతున్న శిక్షణ లో భాగంగా తయారు చేసిన సోప్స్ , షాంప్స్, జ్యూట్ అండ్ క్లాత్ బ్యాగ్స్ చూపించారు. అలాగే ఎస్. హెచ్.జి మహిళలు కేశినేని జానకి లక్ష్మీతో మాట్లాడుతూ ఎంపీ కేశినేని శివనాథ్ చొరవ, కేశినేని ఫౌండేషన్ సహకారంతోనే ఈ నైపుణ్యాభివృద్ధి శిక్షణ అవకాశం వచ్చిందన్నారు. తమ జీవనోపాధి మెరుగుపర్చుకునేందుకు శిక్షణ ఇప్పించినందుకు ఎంపీ కేశినేని శివనాథ్ కు వారంతా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జానకి లక్ష్మీ మాట్లాడుతూ మహిళలు తల్చుకుంటే ఏమైనా సాధించగలరని, ముఖ్యంగా పొదుపు చేయటం తెలిసిన ఎస్. హెచ్.జి మహిళలు మరింత శక్తివంతులన్నారు. పొదుపు చేయటంలో విజయం సాధించిన మహిళలు, స్వయం ఉపాధి రంగంలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఎస్. హెచ్.జి అంటే కేవలం సేవింగ్స్ మాత్రమే కాదు...స్వయం సమృద్ధి వైపు అడుగులు వేయటమన్నారు. కేశినేని ఫౌండేషన్ ఎప్పటికప్పుడు మహిళల నైపుణ్యాన్ని ప్రోత్సహిస్తూ నిలబెట్టే సంస్థగా కొనసాగటంతోపాటు, ఎల్లప్పుడూ అండగా, తోడుగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమైన కుటుంబానికి ఒక పారిశ్రామిక వుండాలన్న నినాదం స్ఫూర్తితో ఎంపీ కేశినేని శివనాథ్, కేశినేని ఫౌండేషన్ ద్వారా కృషి చేస్తున్నారని తెలిపారు. అందుకే తన సొంత నిధులతో ఎంపీ కేశినేని శివనాథ్ గ్రామాల పరిపూర్ణ వికాసం కోసం, మహిళల సాధికారత, స్వాలంబన సాధించే విధంగా ప్రణాళిక సిద్ధం చేసి ..ఆ దిశగా ఎన్.ఐ.ఆర్.డి, ఎన్టీఆర్ జిల్లా అధికారుల సహకారంతో ఒక ప్రణాళికగా ముందుకు వెళుతున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్.ఐ.ఆర్.డి సీనియర్ కన్సల్టెంట్ మహ్మద్ ఖాన్, ప్రొఫసర్ డాక్టర్ కతిరేషన్, ట్రైనర్స్ ఝాన్సీ లక్ష్మీ బాయి , డా. జి. అంబిక లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేసిన నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్

**విజయవాడ సెంట్రల్ జనవరి 31 (మనం న్యూస్ )** పింఛను లబ్దిదారులకు పింఛను అందించిన విజయవాడ నగరపాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ శనివారం ఉదయం ముత్యాలంపాడు, గవర్నమెంట్ ప్రెస్ పరిసర ప్రాంతాలని పర్యటించి ఎన్టీఆర్ భరోసా పింఛను లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఆ ప్రాంతాల్లో గల పింఛను లబ్దిదారుల ఆధార్ కార్డు పరిశీలించి, ఫేస్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్ ఆర్ ఎస్ ) ద్వారా చెక్ చేసి పింఛన్ డబ్బులు అందించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కమిషనర్ మాట్లాడుతూ ఉదయం ఆరింటికల్లా పెన్షన్ పంపిణీ మొదలుపెట్టాలని, పెన్షన్ పంపిణీలో ఎటువంటి అలసత్వం వహించరాదని, పెన్షన్ దారుల ఇంటి వద్దకు వెళ్లి కచ్చితంగా పెన్షన్ అందించాలని అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోగల సర్కిల్ 1 పరిధిలో 17,761 పెన్షన్లు, సర్కిల్ 2 పరిధిలో 22,806, సర్కిల్ 3 పరిధిలో 17,609 పెన్షన్లు ఉన్నాయని, వారందరికీ సిబ్బంది సకాలంలో పెన్షన్ పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ పర్యటనలో ఇంచార్జి కమిషనర్ తో పాటు సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## అంబటి నివాసం పై జరిగిన దాడిని ఖండించిన మాజీ మంత్రి వెలంపల్లి



**విజయవాడ పశ్చిమ జనవరి 31( మనం న్యూస్)** కూటమి వచ్చాక అటవీక పరిపాలన జరుగుతుంది..రెడ్ బుక్ రాజం గం నడుస్తుంది ఆంధ్ర రాష్ట్రంలో పేరున్న కాపు నాయకుడు అంబటి రాంబాబు చంద్రబాబు ని అనలేదు అని చెప్పిన దాడి చేస్తారా. టీడీపీ గుండాలు ఇంటి మీదకు వస్తుంటే పోలీసులు జోద్యం చూస్తున్నారు. డీజీపీ ఏమి అయ్యారు హోమ్ మంత్రి ఏమి చేస్తున్నారు. చంద్రబాబు కి పరిపాలన చేతకాక ఈ అటవీక పాలనా చేస్తున్నారు. ఇంట్లో ఆడవాలను కూడా బయదోళనకు గురి చేశారు. ఇంటి మొత్తం ధ్వంసం చేశారు ఉన్నది మాట్లాడితే తప్పవాస్తవాలు మాట్లాడితే ఇంటికి వెళ్లి కొడతారా జగనన్న వస్తే వీళ్లంతా రోడ్లు పైన తిరగగలరా. రాం బాబు ఏమి అయ్యారు ఎక్కడ ఉన్నారో ఇంక తెలియలేదు సాక్ష్యత్ ఓ మహిళా ఎమ్మెల్యే దాడి చేయడం హెయం ఆమె ఎమ్మెల్యే గా అన్ ఫిట్ రాంబాబు ని చంపే ప్రయత్నం రాంబాబు కి ఏమైనా అయితే సహించేది లేదు

# ముఖ్యమంత్రిపై అవమానకర వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబు అరెస్ట్ చేయాలి

### మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం

**జగ్గయ్యపేట జనవరి 31 మనం న్యూస్ :** వైకాపా నేత అంబటి రాంబాబు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి మీద చేసిన అసభ్య, అవమానకర వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం తీవ్రంగా ఖండించారు. శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో బాధ్యతాయుత ప్రజాప్రతినిధిగా వ్యవహరించాల్సిన వ్యక్తి స్థాయి లేని వ్యక్తిగత దూషణలకు దిగడం, వైకాపా రాజకీయ సంస్కృతి ఎంత దిగజారి పోయిం దో బహిరంగంగా చూపుతోందన్నారు.

ప్రజాస్వామ్యంలో విధానాలపై విమర్శలు, రాజకీయ విభేదాలు సహజమని, కానీ వ్యక్తిగత అవమానాలు, నీచ పదజాలం, వ్యక్తిత్వ దూషణలు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించలేమని రఘురాం స్పష్టం చేశారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి పట్ల ఈ రకమైన వ్యాఖ్యలు చేయడం కేవలం వ్యక్తిగత దూషణ మాత్రమే కాదు, ప్రజాస్వామ్య వ్యవస్థపైనే అవమానం అని అన్నారు.



అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలకు ఆయన ఒక్కరే కాదు, ఆ రాజకీయ వాతావరణాన్ని ప్రోత్సహిస్తున్న వైకాపా అధినేత జగన్ మోహన్ రెడ్డి కూడా బాధ్యత వహించాలని రఘురాం డిమాండ్ చేశారు. పార్టీ నాయకులు ఎంత నీచంగా మాట్లాడినా వారిని అడ్డుకోకుండా మౌనం పాటించడం జగన్ నాయకత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. వైకాపా ఎదుర్కొన్న ఘోర ఓటమికి కారణం ప్రజలు కాదని, వారి నాయకుల అహంకారం, అసహనం, దూషణల రాజకీయాలు, ప్రజా వ్యతిరేక ధోరణులేనని రఘురాం స్పష్టం చేశారు. ప్రజలను నిందించడం రాజకీయ పరాజయాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం మాత్రమేనని వ్యాఖ్యానించారు.

వైకాపాకు శత్రువు బయట ఎక్కడో లేదని, వారి నాయకుల ప్రవర్తనే ఆ పార్టీకి అతిపెద్ద శత్రువని, అద్దంలో చూసుకుంటేనే వారి పతనానికి కారణం స్పష్టంగా కనిపిస్తుందని ఘాటుగా వ్యాఖ్యానించారు.

ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగబద్ధ పదవులను అవమానించే వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబుపై పోలీసులు సుమోటాగా కేసు నమోదు చేసి, ఆలస్యం చేయకుండా అరెస్ట్ చేయాలి. లేకపోతే ఇటువంటి రాజకీయ దూషణలకు ప్రోత్సాహం ఇచ్చినట్లే అవుతుంది. చట్టం ముందు అందరూ సమానమనే సూత్రాన్ని అమలు చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని రఘురాం స్పష్టం చేశారు.

చివరగా, వైకాపా అధినేత జగన్ మోహన్ రెడ్డి పార్టీ తరఫున ప్రజలకు క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి నెట్టెం రఘురాం డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో మాటలకు బాధ్యత ఉండాలని, రాజకీయాలు విలువలతో నడవాలని ఆయన స్పష్టం చేశారు.

## అగ్నిప్రమాదాల నివారణ చర్యలు ఖచ్చితంగా పాటించాలి




**విజయవాడ సెంట్రల్ జనవరి 31 (మనం న్యూస్ )** అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు ఖచ్చితంగా పాటించాలని విజయవాడ నగర పాలక సంస్థ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాలాద్రి అన్నారు. ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ ఆదేశాల మేరకు శనివారం ఉదయం సిద్దార్థ్ హాస్పిటల్, సూర్యారావుపేట మరియు నితిన్ మహాజన్ డెంటల్ క్లినిక్, కనకదుర్గ కాలనీ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. సిద్దార్థ్ హాస్పిటల్, సూర్యారావుపేట మరియు నితిన్ మహాజన్ డెంటల్ క్లినిక్, కనకదుర్గ కాలనీ లో క్షేత్రస్థాయిలో పరిశీలించి వారికి అగ్నిప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యల సామాగ్రి ఉందా లేదా అని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాటి వినియోగం తెలుసా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన నివారణ జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించడమే కాకుండా వారిచే వారి పరికరాలను ఎలా ఉపయోగించాలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గుణదల లూర్దుమాత 102 వ మహోత్సవాల నవదిన ప్రార్థనలు ప్రారంభం

**విజయవాడ తూర్పు జనవరి 31 (మనం న్యూస్ )** విజయవాడ గుణదల పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక తల్లిగా నిరాజనాలు అందుకుం టున్న మరియమాత. దక్షిణ భారతదేశంలో రెండో అతిపెద్ద కతోలికి పుణ్యక్షేత్రంగా ఘనతెక్కిన గుణదల లోతు మాత 102 వ మహోత్సవాల నవదిన ప్రార్థనలో శనివారం వైభవంగా ప్రారంభ మయ్యాయి. విజయవాడ క్యాథలిక్ డయాసిస్ మోస్ట్ రెవరెండ్ బిషప్ పీఠాధి పతులు తెలగ తోటి జోసెఫ్ రాజారావు , మోన్సిన్యోర్ రెవ. ఫాదర్ మువ్వల ప్రసాద్, వికార్ జనరల్ రెవ. ఫాదర్ మేశపాం గాబ్రియేలు, పుణ్యక్షేత్రం రెక్టర్ రెవ. ఫాదర్ యేలేటి విలియం జయరాజు స్వామి, ఎడ్యుకేషన్ దస్క్ డైరెక్టర్ రెవ. ఫాదర్ కొలకాని మరియన్న, సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ రెవ. ఫాదర్ తోట సునీల్‌రాజు, డయోసిస్ పోక్రెయిటర్ రెవ. ఫారద్ జి. కిరణ్‌బాబు తదితర ఫాదర్స్, సిస్టర్స్ పుణ్యక్షేత్ర ప్రధాన దేవాలయం వద్ద పరిశుద్ధ మరియమాత పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు తెలతోటి జోసఫ్ రాజరావు అశేష భక్తవాళికి దివ్య సందేశమిస్తూ భారత దేశ వ్యాప్తంగా గుణదలమాత పుణ్యక్షేత్రం భక్తులచేత విశ్వాస శిఖరంగా వెలుగొందు తున్నారు. మరియామాత భక్తుల చేత నీరాజనాలు అందుకొంటుదన్నారు. క్రీస్తు తల్లి అయిన



మరియమాతను గౌరవిస్తే దేవుని అనుగ్రహాలు తప్పక లభిస్తాయన్నారు. స్త్రీలందరిలో మరియ తల్లి ధన్యురాలని చెప్పారు. లూర్దుమాత మధ్యత్వ ప్రాథర్ధన ద్వారా దేవుని చెంతకు చేరుకోవచ్చని తెలిపారు. దేవుని రక్షణ కార్యాన్ని కొనసాగించటానికి మరియమాతను దేవునితల్లిగా ఎనుక్నోవటం జరిగిందని భక్తులకు ఆయనకు వివరించారు. విజయవాడ కతోలిక వీరం మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, పుణ్యక్షేత్రం రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు స్వామి మాట్లాడుతూ ఈ సంవత్సరం ఫిబ్రవరి 9,10,11 తేదీల్లో మూడురోజులపాటు జరిగే గుణదల లూర్దుమాత 102వ మహెూత్సవాలను అశేష భక్తకోటి క్రమశిణతో దిగ్విజయంగా జరుపుకో వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఫాదర్ కొలకాని మరియున్న, డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్‌రాజు, పుణ్యక్షేత్ర సహాయ గురువులు బి.వినయ్, జి. బాలస్వామి, కె. ప్రతాప్,రాంరెడ్డి సంఘపెద్దలు ప్రెసిడెంటుం నువ్వుల విజయ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు పై వైసిపి అంబటి వ్యాఖ్యలు సంస్కారహీనం

### ఘాటుగా స్పందించిన ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

**గన్నవరం గన్నవరం 31( మనం న్యూస్ ) :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యల పై ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబటి వ్యాఖ్యల పై ఘాటుగా స్పందించారు. అంబటి రాంబాబు సంస్కారహీనంగా మాట్లాడారని మండిపడ్డారు. “అంబటి అసలు అన్నం తింటున్నాడా లేక గడ్డి తింటున్నాడా?” అంటూ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ‘బూతుల మంత్రులు’గా ముద్ర వేయించుకున్నందుకే ప్రజలు వారిని చిత్తుగా ఓడించారని, ఆ ధోరణి వల్లే వైసీపీకి కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదని యార్లగడ్డ విమర్శిం చారు. ముఖ్యమంత్రి వంటి గౌరవప్రదమైన పదవిలో ఉన్న వ్యక్తిపై అంబటి చేసిన ‘రోత’ వ్యాఖ్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొ న్నారు. వైసీపీ నాయకులు తమ నోటిని



అదుపులో పెట్టుకోకపోతే భవిష్యత్తులో పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా, తెలుగు భాషా మర్యాదలను మంటగలుపుతూ అసభ్యకరంగా మాట్లాడే వారిని అరికట్టేందుకు ప్రభుత్వం ఒక కొత్త చట్టాన్ని తీసుకురావాలని యార్లగడ్డ సూచించారు. సమాజంలో ఇటువంటి ధోరణి పెరగకుండా ఉండాలంటే, ముఖ్యమంత్రిని దూషించిన అంబటి రాంబాబును తక్షణమే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## అనాధ బాలలను ఆదుకోవలసిన భాద్యత మనందరి మీద ఉన్నది

### ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ హిమబిందు

**జగ్గయ్యపేట జనవరి 31 మనం న్యూస్ :** తల్లితండ్రులు లేని అనాధ పిల్లలను ఆదుకోవలసిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని న్యాయమూర్తి ఏ హిమబిందు అన్నారు. మండల లీగల్ సెల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక విజ్ఞాన్ విద్యాసంస్థల లో హై స్కూల్ విద్యార్థులకు పలు రకాల చట్టాలపై అవగాహనా సదస్సు నిర్వహించటం జరిగింది. ముఖ్య అతిధులుగా పాల్గొన్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.హిమబిందు మాట్లాడుతూ తల్లిదండ్రులను లేని అనాధ పిల్లలను ఆదు కోవాలసిన భాద్యత సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి పై ఉందని విద్యార్థులకు తెలియజేసారు. బాలికలు వివిధ ప్రదేశాలలో ఎదుర్కొను లైంగిగ వేధింపులను ఎలా ఎదుర్కోవాలి , తమను తాము ఎలా కాపాడుకోవాలి అనే విషయాలను మరియు పోక్సో చట్టం గురించి, బాల్య వివాహాలు జరిపినట్లయితే ఇరుపక్షాల తల్లిదండ్రులకు, వివాహం జరిపే పురోహితుడు పైన కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసారు. స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి మాట్లాడుతూ అనాధ బాలలను చేరదీయుటలో మరియు బాల్య వివాహాలను అరికట్టటానికి తమ విద్యార్థులతో పాటు తల్లిదండ్రులను కూడా చైతన్య పరుస్తామని, ఏదైనా జరుగుతున్నట్లు తమ దృష్టికి వస్తే తప్పనిసరిగా అడ్డుకుంటామని, రేపటి ఆరోగ్య కరమైన సమాజం కోసం మండల లీగల్ సెల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో ఎంతో ఉన్నత హోదాలో ఉన్న న్యాయమూర్తి ఇటువంటి అవగాహన సదస్సు ఏర్పాటు చేయటం, దానికి తమ విద్యాసంస్థను ఎంచుకోవటం చాలా సంతోషంగా ఉందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపాగ సుందరరావు , న్యాయవాదులు దాసరి నాగేశ్వరరావు స్కూల్ ప్రిన్సిపల్ అలెక్స్ జోసెఫ్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అంబటి రాంబాబుపై జరిగిన దాడి హేయమైన చర్య : కౌన్సిలర్ వట్టెం మనోహర్

**జగ్గయ్యపేట జనవరి 31 మనం న్యూస్ :** మాజీ మంత్రి కాపు నేత అంబటి రాంబాబు పై జరిగిన దాడి ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు కౌన్సిల్ సభ్యులు వట్టెం మనోహర్ ఖండించారు. శనివారం సాయంత్రం మనోహర్ మాట్లాడుతూ కాపు నేత అంబటి రాంబాబు పై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. రాష్ట్రంలో కాపులకు రక్షణ కరువైందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రెడ్ బుక్ రాజ్యాంగం అవలంబిస్తున్నారని తద్వారా అటవీక పాలన జరుగుతుందన్నారు. అంబటి రాంబాబు పై దాడి చేసినటువంటి వ్యక్తులపై వెంటనే క్రిమినల్ కేసులు బనాయించాలని డిమాండ్ చేశారు. దీనికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దేనని ఇలాంటి సంఘటనపై కాపు సమాజం అంతా పునరాలోచించాలని ప్రభుత్వం కాపుల సంక్షేమాన్ని కోరుకోకపోగా కాపుల్లో ఎదుగుతున్నటువంటి నాయకులు మీద వివక్ష చూపించటం ప్రశ్నించే కాపు నేతలను దాడులు చేసి చంపాలన కుట్రతోనే అంబటి రాంబాబు పై దాడి జరిగిందని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి వి జరిగితే కాపు సమాజం చూస్తూ ఊరుకోదని మీరు ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన కాపు సామాజిక వర్గాలలో వైయస్ జగన్మోహన్ రెడ్డి మీద ప్రేమ ఉన్నదని భవిష్యత్తులో నిరూపిస్తామని రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని మనోహర్ తెలిపారు.

